సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-08-2025,గురువారం

# రేపటినుంచే 'ఉచిత బస్సు'



.రేపటినుంచే మహిళలకు ఉచిత బస్సు: రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు

.ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా చెప్పవచ్చు.

.నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభించనున్నారు.

.ఆర్టీసీ బస్సులో స్త్రీ శక్తి పథకాం

**విజయవాడ,ఆగస్టు 14:** రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి: రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉచితబస్సు ప్రయాణానికి రేపటి నుండి శ్రీకారంచుట్టనుంది.ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచితబస్సు సౌకర్యంకల్పించనున్నారు.ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా చెప్పవచ్చు. దేశంలోనే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా ఉంటుంది.ఉచితంగా ఆర్టీసీబస్సులో ప్రయాణం చేసే స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభించ నున్నామని ఈపథకాన్ని పరిశీలన ద్వారా మరింత అధ్యయనం చేసి ఇంకా మంచి ఏర్పాట్లు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధానఉద్దేశం అని రాష్ట్రరోడ్డు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.రోడ్డు రవాణా సంస్థకు 11,495 బస్సులు ఉన్నాయి ఇందులో ఆర్టీసికి సంబంధించి 8716 బస్సులు, అద్దె బస్సులు 2779 ఉన్నాయి.ఈ బస్సుల ద్వారా ఆర్టీసీకి ఏడాదికి 7176 కోట్ల ఆదాయం వస్తుంది.సగటున రోజుకు ఆర్టీసీకి 15 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రతిరోజు ఆర్టిసి 33.55 లక్షల మంది ప్రయాణికులను గమ్యాన్ని చేరుస్తోంది.38.59 కిలోమీటర్ల పరిధిలో ఆర్టీసీకి నెట్వర్క్ ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు 14,123గ్రామాలకు ఆర్టీసీబస్సు సర్వీసులు నడుపుతోందన్నారు.ప్రతి బస్సులో ఆక్యుపెన్సి రేట్ 73.67 శాతం.అయితే ఆగస్టు 15నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత ఈ రేటు ఏ మేరకు పెరుగుతుందో పరిశీలించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.అంతేకాకుండా రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు అదనంగా తీసుకోవాలని నిర్ణయించాం.రద్దీకి అనుగుణంగా దాదాపు 1500 మంది డ్రైవర్లను పిలిచిన వెంటనే డ్యూటీకి వచ్చేలా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి తెలిపారు.పరిస్థితిని బట్టి మహిళకు మరింత మెరుగైన సేవలు ఆర్టీసీ ద్వారా ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు.రద్దీకి అనుగుణంగా మహిళలకు ఆర్టీసీ డిపోల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిమౌలిక సదుపాయాలు కల్పించే ఒదుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఉచిత మహిళల ప్రయాణం ద్వారా ఆర్థికంగా ప్రతి ఏటా 2400 కోట్లు భారమైన వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.ఈ పథకాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలు ఆంధ్రవైపు చూసేలా చేస్తామని రాంప్రసాదొడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతంప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పల్లెవెలుగు, >>2



జస్టిస్ హరినాథ్ జస్టిస్ కిరణ్మయి జస్టిస్ సుమతి జస్టిస్ విజయ్

## ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా నలుగురు ప్రమాణ స్వీకారం

**విజయవాడ,ఆగస్టు 14:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో నలుగురు అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు.రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాధ్ నూనెపల్లి,జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి),జస్టిస్ సుమతి జగడం,జస్టిస్ న్యాపతి విజయ్లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొదటి కోర్టు హాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆనలుగురు అదనపు న్యాయమూర్తులచే న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకారం చేయించారు.హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు న్యాయ వాదుల సంఘంఅధ్యక్షులుకె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు సీరియస్



**హైదరాబాద్,ఆగస్టు14:** హైదరాబాద్లో నివసిస్తున్నవారికి హైడ్రాఅంటే బాగా తెలుసు.గత కొన్నిరోజులుగా అక్రమ కట్టడాలను,నాలాలపై నిర్మిస్తున్న భారీభవనాలను కూల్చివేస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్లో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదాన్ని మోపుతున్నది.అక్రమకట్టడాల వెనుక ఎంతటి బడానేతలు ఉన్నా,సెలబ్రిటీలు ఉన్నా సరే ఏమాత్రం వెనుకంజ వేయకుండా కూల్చివేస్తున్నది.దీనికారణంగా అనేకులు తమఇళ్లను కోల్పోతున్నారు.కొత్తగా కట్టించుకున్న ఇళ్లను సైతం ఏమాత్రం ఉపేక్షించకుండా హైడ్రా కూల్చివేస్తున్నది.దీంతో అనేకమంది బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.పలుమార్లు హైకోర్టు హైడ్రాపై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ వచ్చింది.అయినా హైడ్రా తన తీరును మార్చుకోకపోవడం విశేషం.తాజాగా రంగారెడ్డి జిల్లా ఖానామెట్ గ్రామంలో వెంకటేశ్వరరావు అనే వ్యక్తి తన 1.07ఎకరాల భూమి విషయంలో హైడ్రా చట్ట విరుద్ధంగా జోక్యం చేసుకుంటుందని హైకోర్టును ఆశ్రయించాడు.ఈ పిటిషన్ విచారిస్తూ హైడ్రాపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది.వాహనాలకు ఆ రంగులేంటి?ఏదో యుద్ధానికి వెళ్తున్నట్టు వాహనాలకు ఆర్మీరంగులేంటని,చెరువులకు ఎఫ్ఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలు చేయడమేంటని అసహనం వ్యక్తం చేసింది కోర్టు.ప్రభుత్వ భూముల రక్షణ పేరిట >>2

## రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం



**హైదరాబాద్,ఆగస్టు14:** పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలుస్తున్న తెలంగాణకు రాజకీయ అక్కసుతోనే కేంద్రం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు.సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో వివక్ష చూపించి,రాష్ట్రం పై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందంటూ ఓ ప్రకటనలో మండిపడ్డారు.ప్రపంచస్థాయి అధునాతన సిస్టమ్ అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది.మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం.అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం.రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తుది ఆమోదం లభిస్తే పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అని విమర్శించారు.అన్ని రకాలుగా అర్హతలున్నా తెలంగాణను విస్మరించి కనీస సంసిద్ధత >>2

## సారధ్యం పేరుతో రాష్ట్రంలో పర్యటన

**హైదరాబాద్,ఆగస్టు14:** పార్టీ బలోపేతం కోసం సారథ్యం పేరుతో రాష్ట్రమంతటా పర్యటించి నిస్తేజంగా ఉన్న పార్టీని పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నామని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు పివిఎన్.మాధవ్ పేర్కొన్నారు.నెల్లూరులోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సారధ్యంలో భాగంగా బిజెపి పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ,రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో పర్యటిస్తున్నానని పివిఎన్.మాధవ్ తెలిపారు.గత నెల 27వ తారీకున కడప నుంచి ప్రారంభమై అన్నిజిల్లాల్లో పర్యటిస్తూ నెల్లూరు జిల్లాకు రావడం జరిగిందన్నారు.సభలు,సమావేశాలు,ర్యాలీలతో పార్టీకి వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు.తన పర్యటనలో ప్రముఖ వ్యక్తుల్ని కలవడం,ప్రధాన సమస్యల పైచర్చించి నిర్ణయం తీసుకోవడం,ఆయాప్రాంతాల్లో ఉన్న మహానుభావుల గురించి పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ,పార్టీ క్యాడర్ ప్రేరణ పొందేలా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.ఎక్కడికెళ్లినా పార్టీ కార్యకర్తల్లో,నాయకత్వంలో మంచి స్పందన లభిస్తోందని అన్నారు.సెమీకండక్టర్ పరిశ్రమకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలవడం శుభపరిణామం అని, 460 కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమ రాష్ట్రానికి గేమ్ చేంజర్ కాబోతుందని వివరించారు. రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రావడం మంచి శుభపరిణామం అన్నా



తిరుపతిలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ, భోగాపురం, అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు 1,84,000 కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ, విశాఖలో ఆదానీ డేటా సెంటర్, మూలపేట పోర్టు, మచిలీపట్నం పోర్టు, తదితర అభివృద్ధి కార్యక్రమాలతో గుజరాత్ ను దాటి మన రాష్ట్రం అభివృద్ధిని సాధించబోతుందన్నారు. అంతే కాకుండా దుబాయ్ లో సక్సెస్ అయిన లూలూ కంపెనీ ద్వారా మెగా మాల్స్, ఇంటర్నేషనల్ స్థాయి కన్వెన్షన్ సెంటర్లు వస్తాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో మీర్నుడి >>2



## అక్టోబరు వరకు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**హైదరాబాద్,ఆగస్టు14:** తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక రైళ్లను అక్టోబరు15 వరకు పొడగించనున్నట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు పేర్కొన్నారు.ప్రధాన మార్గాల్లో రద్దీ దృష్ట్యా 54రైళ్లు నడుస్తాయని వివరించారు.కాచిగూడ మధురైతో పాటు తిరుపతి ,నాగర్సోల్కు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా హైదరాబాద్ కొల్లాం,హైదరాబాద్ కన్యాకుమారి మార్గంలో రాకపోకలు సాగిస్తాయని వెల్లడించారు.సికింద్రాబాద్ తిరుపతి నడుమ 10రైళ్లు,కాచిగూడ నాగర్సోల్ రూట్లో 8రైళ్లు,నాందేడ్,తిరుపతికి 10రైళ్లు,నాందేడ్ ధర్మవరంకు 10రైళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు.ఆరు ప్రధాన మార్గాల్లో54 ప్రత్యేకరైళ్ల నుఅక్టోబరు 15వరకు పొడగించారు.ఇకహైదరాబాద్ కొల్లాం వెళ్లే ప్రత్యేక రైలు ఆగస్టు 16 నుంచిఅక్టోబరు 11వరకు ప్రతి శనివారం అందుబాటులో ఉంటుందన్నారు.అదే విధంగా హైదరాబాద్కన్యాకుమారి ప్రత్యేకరైలు అక్టోబరు 8 వరకు ప్రతి బుధవారం నడుస్తున్నట్లు వివరించారు.

## ఆర్మీ జవాన్ అనిల్ కు అశ్రునివాళి - సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

**కారేపల్లి,ఆగస్టు14:** ఆర్మీజవాన్ అనిల్‌కు అశ్రునివాళి–సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు:దేశ సరిహద్దుల్లో 13సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూకాశ్మీర్‌లో యలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్‌కుమార్ కు అభిమానలోకం కన్నీటి వీడ్కోలు పలికింది.వీరుడా నీకువందనం.అమరుడా నీకువందనం అంటూ నిన దిస్తూహో రెత్తించింది.అంతకుముందు ఆర్మీఅధికారులు అనిల్ భౌతిక కాయాన్ని ఆర్మీవాహనంలో తీసుకురాగా,కారేపల్లి ఎక్స్‌రోడ్ నుండి నుంచి స్వగ్రామం సూర్యతండా వరకు 10కిలోమీటర్లు భారీర్యాలీ తీశారు. ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా,భార్య రేణుకతల్లి సాలు అన్నప్రసాద్ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి,పొలంవద్ద సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.ప్రముఖుల నివాళి:జవాన్ అనిల్‌భౌతిక కాయం వద్దపలువురు ప్రముఖులు నివాళులర్పించారు.వైరా శాసనస భ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ, మాజీ శాసనసభ్యులులా వుడియారాములునాయక్ బానోత్ చంద్రావతి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు నివాళి అర్పించారు.



## ప్రేమ పేరుతో యువతిపై పదిమంది సామూహిక అత్యాచారం

**జనగామ,ఆగస్టు14:** స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినా ఇంకా మహిళలకు స్వేచ్ఛ రాలేదనిపిస్తోంది. ఎందుకంటే మహిళ ఒంటరిగా కనిపిస్తే చాలు కామంధులు వారిని వదలిపెట్టడం లేదు. అత్యాచారాలకు పాల్పడుతూ మహిళల్ని కించపరుస్తున్నారు. స్త్రీ అర్థరాత్రి ఒంటరిగా బయట తిరిగినప్పుడే మనకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ ఏనాడో అన్నారు.స్త్రీలు అన్నిరంగాల్లో ప్రవేశించి,తమదైన విజయాలనుపొందుతున్నా ఇంకా వారిపై లైంగిక వేధింపులు తగ్గడం లలేదు. సైన్యం చేర దేశరక్షణకోసం పాటుపడుతున్నా వారికి మాత్రం సరైన రక్షణ దొరకడం లేదు. ఇందంతా ఎందుకు చెబుతున్నారని అనుకుంటున్నారా? రేపు మనం స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకోబోతున్నాం. ఇలాంటి సంతోషకరమైన పండుగసన్నివేశంలో ఓ యువతిపై 10మంది సామూహిక అత్యాచారానికి పాల్పడితే వారిని ఏం చేయాలి? ఈ సంఘటనకుసంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రేమ పేరుతో మోసం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లాకేంద్రానికి చెందిన మహ్మద్ ఒవైసీ అనే వ్యక్తి ఓ యువతి(18)తో ప్రేమలో >>2








## భక్తుల ఫీడ్ బ్యాక్ ప్రామాణికం!

**తిరుమల,ఆగస్టు14:** ఏడుకొండలవాడ గోవిందా.. వడ్డీకాసులవాడ గోవింద నామస్మరణ చేస్తూ ఎంతో భక్తివిశ్వాసాలతో తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు దేవదేవుని దర్శన అవకాశాలు మరింత సులభతరం చేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆలోచన చేస్తోంది.ఇప్పటికే తిరుమలలో టిటిడి పాలకమండలి తీసుకున్న కొన్ని దర్శనాల నిర్ణయాలతో సామాన్యభక్తులు సంతోషంగా, సంతృప్తికరంగా గోవిందుని దర్శనం చేసుకోగలుగుతున్నారు. తెల్లవారుజామున 3.30గంటలకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచివుండే సామాన్యభక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5.30 గంటలకే విఐపి బ్రేక్ దర్శనాలు ప్రారంభించి 7.308 గంటలలోపే ముగించేలా చూస్తున్నారు. ఆ తరువాత ఉదయం 10గంటల వరకు సామాన్యభక్తులకు నిరంతరాయంగా ఆలయంలోపలకు అనుమతించి శ్రీవారిని దర్శించుకునే విధానం బావుందని భక్తులు అభిప్రాయం ఉదయం 10.15 గంటల నుండి మధ్యాహ్నం 12.30-1 గంట వరకు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు భక్తులు,టిటిడి ఉద్యోగులు భక్తులకు దర్శనాలు చేయిస్తున్నారు. ఈ విధానం వల్ల సామాన్యభక్తుల దర్శనాల్లో కొంత తేడాలొస్తున్నాయనేది భక్తుల నుండి సేకరించిన అభిప్రాయం. దీంతో విఐపి బ్రేక్ దర్శనాలను దశాబ్దకాలం క్రింద అమలుచేసిన తరహాలోనే మళ్ళీ సాయంత్రం వేళ విఐపి బ్రేక్ దర్శనాలు అమలుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలనలోకి తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 2వేల వరకు టిక్కెట్లు మంజూరవుతున్నాయి.కేంద్రమంత్రులు, రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు వారి సిఫార్సు లేఖలపై 1,500 వరకు బ్రేక్ టిక్కెట్లు, టిటిడి పాలకమండలి ఛైర్మన్, సభ్యుల లేఖలపై 500 వరకు, దాతలు, స్వయంగా వస్తున్న ప్రోటోకాల్ విఐపిలకు 600వరకు దర్శనాల విఐపి బ్రేక్ లు, 1,500వరకు శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లుపై భక్తులు పలు రకాల సమయాల్లో శ్రీవారిని దర్శనం చేసుకోవడం జరుగుతోంది.

# రేపటినుంచే 'ఉచిత బస్సు'

>> అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ,ఎక్స్ ప్రెస్,మెట్రో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదురకాల బస్సులే రాష్ట్రంలో 85 శాతం పైబడి ప్రయాణికులను రవాణా చేయడం గుర్తుంచుకోవాలని వెల్లడించారు. అందుకే ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాన్ని కల్పించినట్లు వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ అధ్యయనం తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. అంతేకాక ఎన్నికల హామీలన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేస్తామని రాంప్రసాదొడ్డి తెలిపారు.

## హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు సీరియస్

>> హైడ్రా ఎందుకు దూకుడుగా వ్యవహరిస్తుందని,హడావిడి నిర్ణయాలతో ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతుందని హైకోర్టు జస్టిస్‌బి.విజయసేనరెడ్డి నిలదీశారు.ప్రైవేటు భూముల జోలికి ఎందుకు వెళ్తున్నారు?ప్రైవేటు భూముల జోలికి ఎందుకు వెళ్తున్నారని,స్టే ఇవ్వని చెరువుల పరిధిలో వరదలు నివారించడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు అంటే ఏంటో తెలిసి కూడా రంగరాథ్ ఇలా ప్రవర్తించడం సరికాదని కోర్టు తీవ్రవ్యాఖ్యల్ని చేసింది. కాస్త వర్షం వస్తే చాలు రోడ్లన్నీ చెరువుల్ని తలపిస్తుంటాయి.ప్రతిసంవత్సరం వర్షాలు వస్తున్నా,రోడ్లపై వచ్చే వరదల్ని ప్రభుత్వాలు నివారించలేకపోతున్నాయి. ఇదే విషయాన్ని హైకోర్టు హైడ్రాని ప్రశ్నించింది.

## ప్రేమ పేరుతో యువతిపై పదిమంది సామూహిక అత్యాచారం

>> పడ్డాడు. ప్రేమ పేరుతో ఆ యువతిని లొంగదీసుకుని, శారీరకంగా దగ్గరయ్యాడు. అనంతరం స్నేహం పేరుతో ఒవైసీ స్నేహితులు ముత్యాల పవన్ కుమార్, బొద్దుల శివకుమార్, అబ్దుల్ ఖయ్యూం, పుస్తకాల సాయితేజ, ముత్తడి సుమంత్రెడ్డి, గుండ సాయిచరణ్ రెడ్డి, ఒరుగంటి సాయిరాం, నెల్లుట్లకు చెందిన నూకల రవి, పసరమడ్లకు చెందిన జెట్టి సంజయ్ ఆ యువతికి దగ్గరయ్యారు.పెళ్లి పేరుతో గోవాకు తీసుకెళ్లిని ప్రియుడు కాగా ఈ సంవత్సరం జూన్నెలలో మాట్లాడుకుందాం అని పిలిచి యువతిని జనగామలోని ఒక రూముకి తీసుకెళ్లి ఒకరి తరువాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే యువతి భయంతో ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పకపోవడంతో దీన్ని అలుసుగా తీసుకున్న ప్రియుడు, పెళ్లి చేసుకుందామని నమ్మించి గోవాకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెను శారీరకంగా వాడుకొని వదిలేసాడు. దీంతో దిక్కుతోచని యువతి ఎలాగో ఒకలాగా సొంత ఊరికి వచ్చి, తన పిన్ని సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసును విచారించిన పోలీసులు యువతిపై అత్యాచారం జరిగిందని నిర్ధారించి, 10మంది యువకులను అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు.ప్రేమ పేరుతో మోసపోకండి :పోలీసులు కాగా ఇటీవల కాలంలో ప్రేమపేరిట పలు మోసాలు జరుగుతున్నాయి. కాబట్టి అమ్మాయి అయినా అబ్బాయి అయినా గుడ్డిగా ప్రేమపేరుతో వారు ఎక్కడికి రమ్మంటే అక్కడి వెళ్లేవిషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకించి అమ్మాయిలు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న కష్టం వచ్చినా తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు చెప్పుకుంటే సమస్యలకు పరిష్కారం వారే చూసుకుంటారు అని పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

# సారథ్యం పేరుతో రాష్ట్రంలో పర్యటన

>> నామినేటెడ్ పదవుల్లో మీ పార్టీకి ఎందుకు అన్యాయం చేసుకుంటున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, నామినేటెడ్ పదవుల్లో మా పార్టీనే జనసేన పార్టీ, టిడిపి పార్టీలో కూడా కొంత అసంతృప్తి ఉందని వాటన్నిటిని సరి చేసేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి సురేష్ రెడ్డికి,తెలుగు సంస్కృతి భాషల పరిరక్షణ చైర్మన్గా ఆర్డీ విల్సన్ కు పదవులు రావడం మంచి పరిణామం అన్నారు. పార్టీలో కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే విధంగా కార్యకర్తల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. నెల్లూరు ఎయిర్పోర్ట్ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని దీనిపై కూడా అధినాయకత్వంతో చర్చిస్తామని చెప్పారు. రాబోయే పరిశ్రమలతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 128 దేవాలయాలపై దాడులు జరిగాయని చెప్పారు. కొండ బిట్రగుంట అంతర్వేదిలో గత ప్రభుత్వంలో రథాలు తగలబెట్టినా ఎలాంటి విచారణ చేపట్టకుండా చిన్నచిన్న కారణాలతో జరిగాయి అంటూ, కేసులు మూసి వేయడం జరిగిందన్నారు. వీటిని సహించబోమని హిందూ దేవాలయాల పైన దేవుళ్ళ పైన దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి,గుండ్లపల్లి భరత్ కుమార్,వంశీధర్ రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, దయాకర్ రెడ్డి, విజయలక్ష్మి,సురేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

>> లేని ఏపీకి ప్రాజెక్టును ఎలా కేటాయిస్తారని మంత్రి శ్రీధర్ బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామి కాభివృద్ధికి మంచిది కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది.వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని తెలంగాణకు మేలు చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. న్యాయం జరిగేలా చొరవ చూపాలి.రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన తెలంగాణ బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికీ స్పందించకపోతే తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## ప్రాజెక్టుల వద్ద 24 గంటలు పహారా
## అప్రమత్తంగా ఉండండి - మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్,ఆగస్టు14:** ప్రాజెక్టుల వద్ద 24 గంటలు పహారా అప్రమత్తంగా ఉండండి-మంత్రి ఉత్తమ్:రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖా హెచ్చరిస్తున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖాధికారులు పోలీసులు రెవెన్యూ అధికారుల తో సమన్వ యంగా ఉంటూ రోజంతా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రనీటిపారుదల,పౌర సరఫరా శాఖామంత్రి కెప్టెన్ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం నీటిపారుదల శాఖాధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,నాగార్జునసాగర్,జూరాల,కడెంతో సహా ప్రధాన ప్రాజెక్టుల పైసమీక్షచేశారు.వీడియో కాన్ఫరెన్స్ నీటిపారుదల శాఖా ప్రత్యేకకార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయనమాట్లాడుతూ కలెక్టర్లతో,నీటిపారుదల ఉన్నతాధికారులతో నిరంతరం సమాచారంఅంది ంచాలని ఆదేశాలు జారీచేశారు.నీటి పారుదల శాఖలో లష్కర్ నుంచి నీటిపారుదల సెక్రటరీ,ఇఎన్సి వంటి ఉన్నతాధి కారులవరకు అందరూవిధి నిర్వహణలోఉండాలి.ఎవ్వరూ సెలవులలో ఉండకూడదు,కాలువలు,చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటిక ప్పుడు పరిశీలన చేయండి.రాష్ట్రంలోప్రాజెక్టులు,చెరువులు,కాలువ ల పరిస్థితి వాటి ఒఅండ్ఎం విషయంలో తీసుకొ న్న జాగ్ర త్తలపై చర్చించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకోవాలని తెలిపారు.

## వాషింగ్టన్ ను చుట్టుముట్టిన నేషనల్ గార్డ్..

**వాషింగ్టన్,ఆగస్టు 14:** అట్టుడుకుతున్న రాజధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పలు కఠిన నిర్ణయాలను తీసుకుంటున్నారు. వలసవాదులపై ఉకుపాదాన్ని మోపారు. వీసాలపై కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. అక్రమ వలసవాదులను నిర్బంధించి, ప్రత్యేక విమానాల్లో వారిని వెనక్కి పంపిన ఉదంతం మనకు తెలిసిందే. అంతేకాదు ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్శిటీలో విదేశీయులకు చదువుకునే అర్హత లేకుండా చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా సోషల్మీ డియాలో పోస్టులు పెడుతున్నవారిని అరెస్టు చేసి,వారిని తక్షణమే వారి స్వదేశాలకు పంపుతున్నారు ట్రంప్. దీంతో గత కొంతకాలంగా అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో ప్రజలు రోడ్లపైకి వచ్చి, ట్రంప్కు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు.దీనికి కారణం ట్రంప్ తీసుకుంటున్న చారిత్రక నిర్ణయాలే. డీసీలో అత్యవసర పరిస్థితి కాగా డీసీలో అత్యవసర పరిస్థితి నెలకుందని ట్రంప్ అంటున్నారు. అక్కడ నేరాలు ఎక్కువ అయిపోయాయని.అందుకే నేషనల్ గార్డ్స్ ను రంగంలోకి దంపానని ట్రంప్ అంటున్నారు. దాంతోపాటూ పబ్లిక్ సేఫ్టీ ఎమెర్జెన్సీని ప్రకటించారు.నేరాలను అరికట్టేందుకు మెట్రోపాలిటన్ పోలీస్ డిపార్ట్మెంట్ను ఫెడరల్ఆ ధీనంలోకి తీసుకుంటున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే డీసీ మేయర్ మురియల్ బౌసర్ మాత్రం నేరాలు తగ్గుముఖం పట్టాయంటూ ప్రకటన చేయడం గమనార్హం. 2024లో హింసాత్మక నేరాలు 35 శాతం తగ్గాయి.నిరాశ్రయులను బయటకు పంపిస్తా: ట్రంప్ నేరాలను అరికట్టేందుకు అని చెబుతూనే వాషింగ్టన్ లో ఉన్న నిరాశ్రయులను కూడా బయటకు పంపించేస్తామని అంటున్నారు ట్రంప్. వాషింగ్టన్లో దాదాపు 5,138 మంది నిరాశ్రయులైన పెద్దలు,పిల్లలు ఉన్నారు.వీరందరూ బయటకు వెళ్లిపోవాలని ట్రంప్ అంటున్నారు. కావాలంటే బయటకు ఒక ఇంటి స్థలమిస్తామని కానీ డీసీని మాత్రం వదిలి వెళ్లిపోవాలని చెబుతున్నారు. అయితే ఎప్పుడు చేస్తారు,ఎలా చేస్తారు లాంటి వివరాలు మాత్రం ఏం చెప్పడం లేదు.ఇది ఒకరకంగా పేదరికాన్ని నేరంగా చిత్రీకరించే ప్రయత్నం అని విమర్శకులు అంటున్నారు.అయితే ట్రంప్ మాత్రం ఇది వాషింగ్టన్కు స్వేచ్ఛాదినం తిరిగి మన రాజధానిని నేరరహితంగా మార్చబోతున్నాం అని చెప్పుకుంటున్నారు.

# తల్లిపాలవంటి మాతృభాష జాతి సంస్కృతికి ప్రతీక



**హైదరాబాద్,ఆగస్టు14:**(నాంపల్లి):మాతృభాష తల్లిపాలంతటి ప్రాముఖ్యత గలదని, మాతృభాష పరస్పరం సంభాషణల కోసమేకాదు జాతి సాంస్కృతికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర గవర్నరు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మఅన్నారు.అందుకే జాతీయ నూతన విద్యావిధానంలో ప్రాథమికస్థాయి వరకు విద్యార్థులకు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇచ్చిందంటూ ప్రతీఒక్కరూ విధిగా మాతృభాషలో వ్రాయడం,చదవడం అభ్యసించాలని,మాతృభాషలోనే మాట్లాడుకోవాలని,ప్రతీ ఇల్లు మాతృభాష పాఠశాల కావాలని సూచించారు.మండలి వెంకట కృష్ణారావు సేవల ప్రశంస ప్రముఖ గాంధేయవాది,పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసేవకుడు, మహోన్నత రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు మాతృభాషకు చేసిన సేవలు అనితర సాధ్యమన్నారు.1977లో ఏపి ఏర్పడిన భయంకరఉప్పెన సమయంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.అంతర్జాతీయ తెలుగు కేంద్రం స్థాపన తెలుగు జాతిఐక్యతను,తెలుగు భాషసాంస్కృతిక వికాసం, సంస్కృతి పరిరక్షణ, జాతీయ అంతర్జాతీయంగా చాటడానికి అంతర్జాతీయ తెలుగు కేంద్రాన్ని తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పెట్టడం,ప్రతీ సంవత్సరం ఆయన ఆశయానికి కృషిచేస్తున్న వారికి సంస్కృతి పురస్కారాలతో సత్కరించడం ముదావహం అన్నారు.మండలి బుద్ధప్రసాద్‌కు అభినందనలు తండ్రి ఆశయాలకు కొనసాగిస్తూ అన్నివిధాలా పాటుపడుతున్న మండలి బుద్ధప్రసాద్ ను ఎంతగానో అభినందించారు.సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం,మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రసంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవవర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ అతిథులు తెలంగాణ ప్రభుత్వ పూర్వసలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, ఏపి అవనిగడ్డ శాసనసభ్యుడు, ఏపి శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమం తరావు తదితరులతో కలిసి అజోవిభో కందాళం ఫౌండేషన్, అమెరికా అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణను ఘనంగా సత్కరించి 2024 సంవత్సరానికి గాను తెలుగు భాషాభివృద్ధి మండలి, సోలాపూర్ అధ్యక్షుడు కమటం మల్లికార్జున్ను ఘనంగా సత్కరించి 2025 సంవత్సరానికిగాను సంస్కృతి పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపి తెలుగు భాష, సంస్కృతికి వారు చేస్తున్న కృషిని ప్రశం సించారు.స్వాగతం మరియు అధ్యక్షోపన్యా సంముందుగా సభకు విశ్వవిద్యాలయ విస్తరణ విభాగంరింగు రామమూర్తిస్వాగతం పలికారు. ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో గాంధేయ విలువలు, నైతిక నిష్ఠాగరిష్టతకు,ధర్మకర్తృత్వ సిద్ధాంతానికి, నిస్వార్థ సేవా పరాయణతకు నిలువెత్తు నిదర్శ నంగా నిలిచిన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు. పురస్కార స్వీకర్తలను అభినందించారుడా.కె.వి.రమణాచారి ప్రసంగండా.కె.వి.రమణాచారి దేవుడిచ్చే ఆరు సుగుణాలు కలిగివున్న మండలివెంకటకృష్ణారావు స్మరించు కొంటుండగా కుమా రుడు బుద్ధప్రసాద్ వాటిని పుణికిపుచ్చుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

## గంభీర్ మాటతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగిందన్న : టీమిండియా పేసర్




**న్యూఢిల్లీ,ఆగస్టు14:** టీమిండియా యువ పేసర్ ఆకాశ్ దీప్ ఇటీవల జరిగిన ఇంగ్లండ్ పర్యటనలో తన అద్భుతమైన ప్రదర్శనతో క్రికెట్ ప్రేమికుల ప్రశంసలు అందుకున్నాడు.సాధారణంగా ఫాస్ట్ బౌలర్లను కేవలం బంతితో చేసిన ప్రదర్శన ద్వారానే గుర్తిస్తారు.అయితే ఆకాశ్ దీప్ ఈ సిరీస్‌లో బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించి, తనను ఒక పూర్తి ఆల్‌రౌండర్‌గా నిరూపించుకున్నాడు.ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీయడం, మరో మ్యాచ్‌లో కీలకమైన హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు.ఆకాశ్ దీప్ ప్రకారం,తన ఈ విజయాల వెనుక రెండు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి.హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తనపై ఉంచిన అపారమైన నమ్మకం,అలాగే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అందించిన ప్రోత్సాహం. ఇటీవల ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వివరంగా చెప్పాడు.గంభీర్ గురించి మాట్లాడుతూ,గంభీర్ భాయ్ చాలా ఉత్సాహంగా ఉంటారు.ఆయన నన్ను ఎంతగా నమ్ముతారంటే, నా బౌలింగ్,బ్యాటింగ్ సామర్థ్యాలపై నాకే అంత నమ్మకం ఉండదు" అని చెప్పాడు.ఇదే అంకితభావంతో ఎప్పుడూ ఆడాలి ఓవల్ మైదానంలో తన కెరీర్‌లో గుర్తుండిపోయే ఇన్నింగ్స్ ఆడినప్పుడు జరిగిన సంఘటనను కూడా ఆయన గుర్తుచేసుకున్నాడు.ఆ మ్యాచ్‌లో ఆకాశ్ దీప్ 66 పరుగులు చేసి, జట్టు ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడటంలో కీలక పాత్ర పోషించాడు.ఆ ఇన్నింగ్స్ అనంతరం గంభీర్ తన వద్దకు వచ్చి,నీ సత్తా ఏంటో నీకే తెలియదు. చూశావా,నువ్వు ఇది చేయగలవని నేను చెప్పాను. ఇదే అంకితభావంతో ఎప్పుడూ ఆడాలి" అని అన్నారని ఆకాశ్ దీప్ తెలిపాడు.ఆ మాటలు తనలో అసాధారణమైన ఆత్మవిశ్వాసాన్ని నింపాయని, భవిష్యత్తులో మరింత కష్టపడి ఆడాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి మాట్లాడుతూ,గిల్ ఎప్పుడూ నన్ను ప్రోత్సహిస్తాడు. తప్పు జరిగినా,పర్లేదు.నువ్వు తిరిగి బాగానే చేస్తావు అని నమ్మకం ఇస్తాడు.మైదానంలోనే కాదు, మైదానం బయట కూడా మాతో స్నేహపూర్వకంగా ఉంటాడు.అలాంటి వాతావరణం వల్లే ఆటగాళ్లు స్వేచ్ఛగా తమ ప్రతిభను ప్రదర్శించగలుగుతారు" అని అభిప్రాయపడ్డాడు.ఇంగ్లండ్ పర్యటనకు ముందు తన సోదరికి ఇంగ్లండ్ పర్యటన తనకిదే తొలిసారి అయినా, అక్కడి పరిస్థితులు పెద్దగా ఇబ్బంది పెట్టలేదని ఆకాశ్ దీప్ చెప్పాడు. "మేము ఆడిన ఐదు టెస్టుల్లో నాలుగు మ్యాచ్‌లలో పిచ్‌లు ఇంగ్లండ్‌లో ఉన్నట్లు అనిపించలేదు. బంతి పెద్దగా స్వింగ్, సీమ్ అవ్వకపోవడంతో భారత పిచ్‌లపై వేసే లెంగ్త్‌లోనే బంతులు వేయాల్సి వచ్చింది. అది మాకు కలిసి వచ్చింది" అని పేర్కొన్నాడు.ఇంగ్లండ్ పర్యటనకు ముందు తన సోదరికి క్యాన్సర్ అని తెలియడం తన కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆకాశ్ దీప్ భావోద్వేగానికి గురయ్యాడు. పర్యటన ముగిశాక నేరుగా లక్నో వెళ్లి సోదరిని కలిశానని, తన ప్రదర్శన ఆమెకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చెప్పాడు. ఈ పర్యటన అనంతరం తాను కలలుగన్న లగ్జరీ కారును కొనుగోలు చేశానని, అయితే ఈ ఆనందాల కంటే తనకు క్రికెట్టే ముఖ్యమని, దానిపైనే తన పూర్తి దృష్టి ఉంటుందని స్పష్టం చేశాడు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్


**టాలీవుడ్,ఆగస్టు14:**తెలంగాణకు చెందిన ప్రముఖ సింగర్, ప్లేబ్యాక్ ఆర్టిస్ట్,బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 విజేత రాహుల్ సిప్లిగంజ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న సీఎం అధికారిక నివాసంలో జరిగిన ఈ భేటీ మీడియా దృష్టిని ఆకర్షించింది. రాహుల్ సిప్లిగంజ్ తన ప్రత్యేక గాత్రంతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన "నాటు నాటు" పాటకు గాత్రం అందించి ఆస్కార్ అవార్డు గెలుచుకున్న సింగర్‌గా ఆయన పేరు మరింత ఎత్తుకెక్కింది.రాహుల్ తన కెరీర్‌ను యూట్యూబ్ ద్వారా స్వీయ రచనలు, కవర్ సాంగ్స్‌తో ప్రారంభించారు. తరువాత సినిమాల్లో అవకాశాలు లభించాయి.ప్రముఖ నేపథ్య గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ గురువారం (ఆగస్టు 14, 2025) జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను కలిశారు. బోనాలు పండుగ సందర్భంగా జూలై 20న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ..1 కోటి నగదు పురస్కారానికి కళాకారుడు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్. సిద్ధార్థ్‌మల్హోత్ర



**బాలీవుడ్,ఆగస్టు14:** యువ నటీనటులు జాన్వీ కపూర్,సిద్ధార్థ్ మల్హోత్ర తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం గురువారం ఉదయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెల్లవారుజామునే వీరిద్దరూ తిరుమల చేరుకొని, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి నైవేద్య విరామ సమయంలో దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో అడుగుపెట్టిన క్షణం నుంచే వీరిని చూసేందుకు అభిమానులు,భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వీరి రాకతో తిరుమలలో కాసేపు బాలీవుడ్ హంగు అలముకుంది.దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు జాన్వీ, సిద్ధార్థ్‌లకు వేద మంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ అధికారులు వీరిని పట్టు సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.పరమ్ సుందరిఈ సందర్భంగా జాన్వీ కపూర్ సాంప్రదాయ దుస్తుల్లో మెరిసి, భక్తి భావంతో స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకంగా కనిపించింది. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా సంప్రదాయ వేషధారణలో హాజరై భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.ఇకపోతే,జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం"పరమ్ సుందర్తి. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ ఈ జంట తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిద్దరూ కలిసి తిరుమల దర్శనం చేసుకున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వార్ 2 మూవీ రివ్యూ




**టాలీవుడ్,ఆగస్టు14:**సినీప్రియులకు యాక్షన్ ఫుల్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ అంటే వచ్చే పేర్లలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్."దేవర సినిమా రిలీజ్ సమయంలో కాలర్ ఎగరేసి తన అభిమానుల హృదయాలు గెలుచుకున్న తారక్,నా అభిమానులు కాలర్ ఎత్తుకునే సినిమాలే చేస్తాను" అని అప్పట్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. అయితే వార్ 2 విషయంలో ఆయన ఒక అడుగు ముందుకు వేసి ఒక్క కాలర్ కాదు,ఏకంగా రెండు కాలర్లు ఎత్తేశారు.ఈ స్టైల్ గెస్టర్ ఫ్యాన్స్‌లో మాస్ హంగామాను రేపింది.ప్రి రిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ,ప్రతిసారి ఒక్కటే కాలర్ ఎగరేస్తా.కానీ ఈసారి రెండూ ఎత్తాను. ఎవరెన్ని మాట్లాడుకున్నా, బొమ్మ అద్భుతంగా వచ్చింది. పండగ చేసుకోండి" అని చెప్పి అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. నిజానికి,కూలీ సినిమా పక్కనే వార్ 2 రావడం వల్ల బాక్సాఫీస్ పోటీ బీభత్సంగా మారింది.రెండు ప్యాన్ ఇండియా బడ్జెట్ మూవీస్ ఒకేసారి రంగంలోకి రావడంతో ఎవరెవరు గెలుస్తారన్న ఆసక్తి పెరిగింది.ఎన్టీఆర్ మాట్లాడిన మాటలు కూడా.వార్ 2పై నమ్మకాన్నిరెట్టింపుచేశాయి.మరి వార్ వన్ సైడ్‌గా సాగిన వార్ 2 కథ ఏంటో,రివ్యూ లో తెలుసుకుందాం.కథ కలిని సంహరించడానికి కల్కిగా మారిన కబీర్ (హృతిక్ రోషన్),విక్రమ్ చలపతి (ఎన్టీఆర్)ల కథే వార్ 2.రా ఏజెంట్ అయిన కబీర్, కలి అనే అజ్ఞానశక్తి చెప్పుచేతల్లో పనిచేస్తూ దేశ ద్రోహానికి పాల్పడుతుంటాడు.ఆ ప్రయత్నంలో దేశం కోసం ప్రాణం పెట్టే మేజర్ సునీల్ లూథ్రా (అశుతోష్ రానా)ని ఓ ఆపరేషన్‌లో భాగంగా చంపేస్తాడు కబీర్. అతన్ని పట్టుకోవడం రా టీంకి మేజర్‌గా వస్తాడు విక్రమ్.ఒకప్పుడు తనకి గాడ్ ఫాదర్‌గా ఉన్న లూథ్రాని కబీర్ ఎందుకు చంపాడు? సోల్జర్‌గా దేశంకోసం ప్రాణం పెట్టేక బీర్,దోశద్రోహిగా ఎందుకు మారాడు? శత్రుదేశాలతో ఎందుకు చేతులు కలిపాడు? తనని పట్టుకోవడానికి వచ్చి మేజర్ విక్రమ్ కోసం, కబీర్ తెలుసుకున్న నిజాలేంటి? అసలు వీళ్లిద్దరిలో ఎవరు సోల్జర్? ఎవరు దేశద్రోహి? అసలు ఆ అజ్ఞానశక్తి కలి ఎవరు? ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే కబూరఘులకు కబీర్‌విక్రమ్‌లకు లింకేంటి? అన్నదే వార్ 2 కథలోని ట్విస్ట్‌లు,టర్న్‌లు.



## వికారాబాద్ జిల్లాలో భూప్రకంపనలు

**వికారాబాద్,ఆగస్టు 13:** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఉదయం 4గంటల ప్రాంతంలో భూప్రకం పనలువచ్చాయి.పరిగి మండల పరిధిలోని బసిరెడ్డిపల్లి,రంగాపూర్,న్యామత్నగర్ గ్రామాల్లో మూడుసెకండ్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో ప్రజలు భయంతో వణికిపోయారు.జస్ట్ మూడు సెకండ్లపాటు కంపించిన భూమి మళ్లీప్రకంపనలు రాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.




## కూలీ సినిమా రివ్యూ

**టాలీవుడ్,ఆగస్టు14:** సినిమా విషయానికి వస్తే రజినీకాంత్ మాస్‌లుక్స్ కటౌట్ సూపర్ అంతేసైమన్ ( నాగార్జున అక్కినేని ) పోర్టులో అక్రమ దందాలు నిర్వహిస్తుంటాడు. సైమన్ వద్ద దయాల్ (సౌబీన్ షాహిర్) నమ్మకంగా పనిచేస్తుంటాడు.సైమన్ చేసే అక్రమ వ్యాపారాన్ని తెలుసుకోవడానికి పోలీసులు అండర్ కవర్ ఆపరేషన్ చేస్తుంటారు.అలాంటి వారిని గుర్తించి చంపేయడం దయాల్ పనిగా పెట్టుకొంటాడు. అయితే రాజశేఖర్(సత్యరాజ్)ను దయాల్ చంపేస్తుంటాడు.అయితే తన స్నేహితుడు రాజశేఖర్ మరణిస్తే.చివరి చూపు కోసం దేవా(రజనీకాంత్) వెళ్తే అతడి కూతురు ప్రీతీ(శృతిహాసన్) అడ్డుకొంటుంది.అయితే రాజశేఖర్ మరణం తర్వాత ప్రీతీతో ఇద్దరు చెల్లెల ప్రాణాలకు ముప్పు ఉందని తెలుసుకొన్న దేవా వారిని రక్షించడానికి రంగంలోకి దిగుతాడు.ఇంకా శృతిహాసేన్ ఒన్లీ కూతురు క్యారెక్టర్ చేసింది సినిమా మొత్తమ్ ఎవరి కూతురు అనేది కూడా సస్పెన్స్ ఉంది .ఇంకా మిగతాది మీరు థియేటర్ లో చూసుకోండి.లోకేష్ కనకరాజ్ స్టైల్ యాక్షన్ సీక్వెన్స్‌లు రజనీకాంత్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ వార్త రేటింగ్ అనిరుధ్ మ్యూజిక్ మాస్ సాంగ్స్ వంటి హిట్ పాటలు భారీ తారాగణం గెస్ట్ అపియరెన్స్‌లు ( 3.5/5 )

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD